www. aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
adikavi Nannaya University
9701293231




తొలి తెలుగు విశ్వవిద్యాలయ వారపత్రిక

# నన్నయ వాణి


ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు — సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్ — ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 1 | సంచిక :17 | 01-02-2021 | పుటలు : 4




**జనవరి 31**
**మహాత్మాగాంధీ వర్ధంతి**

అతడొక పవిత్ర ధర్మ
దేవాలయంబు!
అతడొక విచిత్ర
విశ్వవిద్యాలయంబు!
ఆ మహాశక్తి
అంతయింతంచు తూచ
జాల మతడొక
పెద్ద హిమాలయంబు!!

– కరుణశ్రీ

# 'నన్నయ'లో ఫిల్మ్ కోర్సును ఏర్పాటు చేద్దాం

## ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్




డైరెక్టర్ శంకర్‌ను సన్మానించి అభినందిస్తున్న వీసీ జగన్నాథరావు

**26.01.21 (మీడియాసెల్)** కళలకు పుట్టినిలైన గోదావరి జిల్లాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిల్మ్ కోర్సును ఏర్పాటు చేస్తామని ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయాన్ని డైరెక్టర్ శంకర్ సందర్శించి, వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుతో విశ్వవిద్యాలయ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో గోదావరి జిల్లా వాసులకు ఆపారమైన అనుభవం, అవకాశాలు ఉన్నాయని దానిని సద్వినియోగం చేసుకుంటూ ఫిల్మ్ స్టడీ కోర్సును నన్నయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని వీసీ సూచించారు. లోకల్ టేలెంట్‌ను ప్రోత్సహించే విధంగా తక్కువ ఫీజులతో ఫిల్మ్ స్టడీస్, ఫైన్ ఆర్ట్స్ వంటి కోర్సులను ఏర్పాటు చేయవచ్చునని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని పెద్దల సహకారంతో ఇటువంటి కోర్సులను విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకురావచ్చని తెలియజేసారు. అలాగే గోదావరి జిల్లాలను ప్రతిభింబించే విశ్వవిద్యాలయ గీతానికి చిత్రానువాదం చేయాలని వీసీ కోరారు. దీనిపై డైరెక్టర్ శంకర్ సానుకూలంగా స్పందించి కళల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు మంచి శిక్షణను అందించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే వీసీ జగన్నాథరావు ఆలోచనలను స్వాగతిస్తున్నామని అన్నారు. విశ్వవిద్యాలయంలో ఫిల్మ్ కోర్సును ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేస్తామని చెప్పారు. నటన, దర్శకత్వం, ఫొటోగ్రఫీ, లలితకళలు వంటి శిక్షణను అందించే చక్కని వేదికగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉండబోతుందని ఆయన తెలియజేశారు. శంకర్‌ను వీసీ సన్మానించి, విశ్వవిద్యాలయ జ్ఞాపికతో అభినందనలు తెలియజేశారు. యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, పిఆర్‌వో పువ్వల ఆనంద్ పాల్గొన్నారు.



ఫిల్మ్ స్టడీ కోర్సుల ఏర్పాటుపై చర్చిస్తున్న వీసీ, శంకర్



పుస్తకాల్లో దొరికిన
నెమలీక !
ఎప్పటికీ చెరిగిపోని
బాల్యరేఖ !!

-ఆచార్య ఎన్. గోపి.

# దేశభక్తితో వర్సిటీని అభివృద్ధి చేద్దాం

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు




అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**26.01.21 (మీడియాసెల్)** దేశభక్తితో, స్వాతంత్ర్యా సమరయోదుల స్ఫూర్తితో కోవిడ్ వంటి పరిస్థితుల్లో విజ్ఞానాన్ని వికసింపజేశామని అదే స్ఫూర్తితో విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేద్దామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు విశ్వ విద్యా లయంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. దేశాభివృద్ధికి పాటుపడిన నాయకులను, సంఘసంస్కర్తల జీవితాలను గురించి నేటి తరం యువత తెలుసుకోవాలని వారి మార్గంలో పయనించాలని చెప్పారు. గణతంత్ర దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు, అధ్యాపకులకు వివరించారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలను పూర్తిగా అందుకోవాలని విధులను, బాధ్యతలను గుర్తెరిగి ఉత్తమ పౌరులుగా యువతరం ముందుకు సాగాలని సూచించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కొత్త ఆలోచనలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపథంలో నడిపించామని దేశభక్తి స్ఫూర్తితో మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామని తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్ విశ్వవిద్యాలయ సిబ్బంది అందరికీ 72వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.రమనేశ్వరి, డీన్ ఆచార్య వై.శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ




జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

# సంపాదకీయం

## అమృతం కురిసిన రాత్రి



'అన్నం చల్లారి పోతుంది తమ్ముడూ... అని చెప్పటానికొచ్చాను. నీ గుడిసె తలుపు తాళంవేసి ఉంది.అక్కడో కాగితపుచీటీ చూశాను. అందులో ' నాకోసం దుఃఖించు' అని వ్రాసిఉంది. క్రింద సంతకం లేదు కానీ.... ఆ అక్షరాలలో మానవజాతి సొంత దస్తూరీని పోల్చుకున్నాను. చిన్నతనంలో మరణించిన ఫ్రెంచికవి రాంబో మీద ఒక అమెరికన్ కవి రాసిన గీతమిది. చిన్నతనంలోనే చనిపోయిన ప్రపంచంలో అన్ని దేశాల కవులకి ఇది వర్తిస్తుంది. శంకరాచార్యులు, షెల్లీ, రూపర్ట్ బ్రూక్, డిలాన్, థామస్, తెలుగులో దేవరకొండ బాలగంగాధర తిలక్... అందరికీ ఇది అనువర్తిస్తుందంటారు శ్రీశ్రీ .

తిలక్ 1920లో పశ్చిమ గోదావరిజిల్లా తణుకులో పుట్టారు. 2020కి వందేళ్లు. ఇది శతజయంతి సంవత్సరం. ఆధునికాంధ్ర కవితా చరిత్ర తిలక్ గురించిన ప్రస్తావన లేకుండా సంపూర్ణం కాదంటారు పరిశోధకులు. ఛందస్సులోనే కవిత్వానికి అందం ఉందని భ్రమపడే లోకానికి వచన కవితారచనలో విజయం సాధించారు తిలక్. గాజు కెరటాల వెన్నెల సముద్రాలూ, జాజి పువ్వులు,అత్తరు దీపాలు, మంత్ర లోకపు మణి స్తంభాలూ తన కవితా చందనశాలా సుందర చిత్రవిచిత్రాలని చాటాడు. మురికి కాలువ మీద, ముసలితనం మీద, మృషా జగతి మీద మహోదయం వికసించదని వసంతం హసించదని తెలిపాడు. మానవుడే దానవుడై వర్తిస్తుంటే దేవుడు మాత్రం ఏం చేస్తాడని, అన్నిటికీ మూలం మానవ స్వభావం అని తేల్చిచెప్పాడు. సిద్ధాంతాలకు అతీతమైన మానవతా ధర్మాన్ని ప్రతిపాదించాడు. ఆయనకు నిఖిల సృష్టిలోని ఖిలం గురించి తెలుసు. సుందరమైన సమాజమనే హృదయ పాత్ర విషంతో నిండి ఉందని తెలుసు. ఆ బాధ్యత మానవునిది. సమాజం బాగుపడాలనే ఆకాంక్షతో ఒక నిశ్శబ్ద విప్లవాన్ని ఆహ్వానించారు.

కవిత కొత్త అనుభవాల క్రాంతి పేటికను తెరవాలని, కదిలించాలని, ఈ కాలంలో బ్రతికి, ఈ ప్రపంచాన్ని ప్రతి ఫలించాలని ఇంటికున్న కిటికీలన్నీ తెరచి అన్ని పవనాల్నీ ఆహ్వానించాలంటారు. నువ్వు చెప్పేది ఏదైనా నీదై ఉండాలి, నీలోంచి రావాలి. చించుకుని రావాలంటారు. కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమల్ని బహిర్గతం చేయాలి.విస్తరించాలి చైతన్య పరిధి. అగ్ని చల్లినా,అమృతం కురిసినా అందం, ఆనందం దాని పరమావధి. ఇదీ తిలక్ కి కవిత్వం గురించి ఉన్న విశాలమైన అభిప్రాయం.


తిలక్ సామాన్యుని జీవితం పట్ల స్పందించాడు. మంచితనం, అనురాగం, మానవత్వం, అందం, ఆనందం ఇవి ఆయన ఆశించిన విలువలు. "అమృతం కురిసిన రాత్రి" కవితా సంకలనంలో అవే సాధించి చూపారు తిలక్. మంచివాడు నిష్క్రమించినా మంచితనం ఉండిపోతుంది.మంచి కవిత నిలబడితే మరణం భయపడుతుంది.

మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో తిలక్ కుటుంబసభ్యులు, వక్తలు తిలక్ వ్యక్తిత్వాన్ని, సాహిత్యాన్ని చర్చించటానికి నన్నయ విశ్వవిద్యాలయం, తెలుగుశాఖ వేదికైంది. ఆ సాహిత్య జీవధారలో వినపడుతోంది ఆయన అమరవాణి! నీరాజనాన్ని అర్పిస్తోంది నన్నయవాణి!!

## మంచి మాట

మంచి పుస్తకాలు చదవని వాడు, చదువు రాని వాడికన్నా గొప్పవాడేమీ కాదు.

– మార్క్‌ట్వీన్



# హారీ పోటర్ పుస్తకం



హారీ పోటర్ రచన ప్రపంచ సాహిత్యంలో ఒక సంచలనం. జె.కె.రౌలింగ్ సృష్టించిన హారీ పోటర్ ప్రపంచ దేశాల్లో కోట్ల మంది పిల్లలు పెద్దలు ఆ పుస్తకాలన్నీ ఆసక్తిగా చదువుతారు.ఆ చిత్రాల్ని ఆనందంగా వీక్షిస్తారు.ఆమె అక్షరాలకున్న శక్తికి, సృజనాత్మక నైపుణ్యానికి హారీ పోటర్ ఒక తార్కాణం. ప్రపంచ వ్యాప్తంగా అరవై రెండు భాషల్లో 270 మిలియన్ పైబడిన కాపీలు అమ్ముడుపోయిన పుస్తకాలు హారీ పోటర్ సిరీస్.ఈ పుస్తక సంచలనాన్ని 'హారీ పోటర్ సునామీ'గా వర్ణించవచ్చు.

1965లో గ్లోసిస్టర్ షైర్ కు ఉత్తరాన ఉన్న చిప్పింగ్ సోడ్ బరీ ప్రాంతంలో జోన్ కాత్లీన్ రౌలింగ్ జన్మించింది. రౌలింగ్ తల్లి పుస్తకాల పురుగు. ఆమె నుంచే పుస్తకాలు చదివే అలవాటు వచ్చింది రౌలింగ్ కి. ఎక్సటర్ యూనివర్సిటీలో ఫ్రెంచ్ చదివిన రౌలింగ్ కొన్నాళ్ళు ప్రచురణ సంస్థలో సెక్రటరీగా పని చేసింది. కొన్నాళ్ళు టీచర్ ఉద్యోగం చేసింది. ఆ సమయంలోనే జార్జ్ అకాంటే అనే టీవీ జర్నలిస్టుతో పరిచయమైంది. 1992లో అతడిని పెళ్లి చేసుకుంది. వాళ్ళ అమ్మాయి పేరు జెస్సికా. కొద్దిరోజుల్లో భర్తతో వేరుపడ్డ రౌలింగ్ 1993లో ఇంగ్లాండ్ చేరింది. తన సోదరి డై వద్ద ఆశ్రయం పొందింది.

నిజానికి ఆరేళ్ల వయసు నుంచి రౌలింగ్ రచనలు చేస్తూ వచ్చింది. 1990లో రైలు ప్రయాణంలో ఆమెకు హఠాత్తుగా హారీ పోటర్ పాత్ర స్ఫురించింది. అప్పటి నుంచి ఆమె మదిలో హారీ పోటర్ పాత్ర మెదులుతూ, ఎదుగుతూనే ఉంది.పోర్చుగల్ లో ఉన్నప్పుడే హారీ పోటర్ మొదటి భాగం రచించింది. 1997లో రెండో భాగం రచించింది. నెమ్మదిగా ప్రపంచానికి హ్యారీ పోటర్ పుస్తకాల్లో ఉన్న మజా అర్థమైంది. ఫలితంగా ప్రపంచానికి హారీ పోటర్ రచన పరిచయమైంది. హారీ పోటర్ పుస్తకాల్లో రౌలింగ్ ఒక మాయా ప్రపంచాన్ని సృష్టించింది. అద్భుతమైన




ఆశ్చర్యకరమైన సన్నివేశాలతో మలుపు తిరుగుతూ రచించిన రౌలింగ్ అద్భుతమైన పుస్తకాలు మన ముందు ప్రత్యక్షం అయ్యాయి. సాహిత్య సంచలనం కలిగించిన హారీ పోటర్ పుస్తకాలు చదవాల్సిందే. లేదంటే ఆ చలన చిత్రాలు లోని అద్భుత సన్నివేశాల్ని వీక్షించాల్సిందే.

– డా. నారాయణ నక్కిన

## వర్సిటీ అభివృద్ధిలో అలుమ్ని పాత్ర కీలకం

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**28.01.21 (మీడియాసెల్)**విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో అలుమ్ని (పూర్వ విద్యార్థుల సంఘం) కీలకపాత్ర పోషిస్తుందని అన్ని విభాగాల్లో అలుమ్నిలు ఏర్పాటు చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో గురువారం అలుమ్ని ఏర్పాటుపై విశ్వవిద్యాలయ అధికారులు, స్పృహా అలుమ్ని అసోసియేషన్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో వీసీ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఐ.ఎస్.ఓ గుర్తింపును సాధించిందని 2021వ సంవత్సరంలో నాక్ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. నాక్ సాధనలో భాగంగా విభాగాలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయస్థాయిలో అలుమ్నిలు ఏర్పాటు చేయాలని సూచించారు. డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీలో స్పృహా అలుమ్ని అసోసియేషన్ విశ్వవిద్యాలయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని వారి సహకారంతో నూతన అలుమ్ని అసోసియేషన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. తరువాత స్పృహా అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో అడ్‌హాక్ అధ్యాపకులకు గైడ్ షిప్ ఇచ్చి ఎక్కువ మందికి పిహెచ్.డి ప్రవేశాలు కల్పించాలని వినతిపత్రాన్ని వీసీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, స్పృహా సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నాగేంద్రకిషోర్, సెక్రటరి రాజేష్ కన్నా, బాడి శ్రీనివాస్, నోరి రాధిక, ప్రత్యేకాధికారులు, ప్రిన్సిపాల్స్, డీన్స్ పాల్గొన్నారు.

## సోషల్ వర్క్‌లో సీట్లను సద్వినియోగం చేసుకోండి

### డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి

**27.01.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్‌వర్క్‌లో పరిమిత సీట్లు ఉన్నాయని పీజీ చేయాలనుకొనే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.డి.జ్యోతిర్మయి అన్నారు. విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించి ఒక ప్రకటనను ఆమె విడుదల చేశారు. ఎం.ఏ. సోషల్ వర్క్ కోర్సులో పరిమిత సీట్లు ఉన్నాయని ఏదైన డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు దీనికి అర్హులని అన్నారు. నన్నయ సెట్ 2021లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ రాయితీలతో సోషల్ వర్క్‌లో చేరవచ్చునని, నన్నయ సెట్ రాయని విద్యార్థులు పూర్తి ఫీజును చెల్లించి కోర్సులో చేరవచ్చునని తెలిపారు. ఎం.ఏ సోషల్ వర్క్ పూర్తిచేసిన విద్యార్థులకు డిఆర్‌డిఏ, ఐటిడిఏ, ఐసిడిఎస్, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, సి.ఎస్.డబ్ల్యూ వంటి సంస్థలలో ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. అలాగే ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలలో అధ్యాపకులుగాను, పీఓ లు గాను పని చేయవచ్చునని చెప్పారు. డిగ్రీ పూర్తి చేసి పీజీ చేయాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.

## మహిళా రక్షణ చట్టాలపై వెబినార్

### బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ జగన్నాథరావు




**25.01.21 (మీడియాసెల్)** భారతదేశంలో మహిళ రక్షణ చట్టాలు (సాంఘిక, ఆర్థిక, రాజకీయం)పై ఫిబ్రవరి 9వ తేదీన నేషనల్ వెబినార్ నిర్వహిస్తున్నామని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వ విద్యాలయంలో సోమవారం దీనికి సంబంధించిన బ్రోచర్‌ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ డిపార్టుమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, యూనివర్సిటీ ఉమెన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళ రక్షణ చట్టాలపై వెబినార్ నిర్వహిస్తున్నారని అన్నారు. దీనికి కన్వీనర్లుగా పొలిటికల్ సైన్స్ విభాగాధ్యాపకురాలు డా.యామిని జ్యోత్స్న, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.కె.నూకరత్నం వ్యవహరిస్తున్నారని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డా.పి.పద్మావతి కీలక ఉపన్యాసాన్ని అందిస్తారని చెప్పారు. మహిళ రక్షణ కోసం ఏర్పాటు చేసిన దిశ యాప్‌ను ఆవిష్కరించిన నన్నయ విశ్వవిద్యాలయంలో మహిళ రక్షణ చట్టాలపై ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగంచేసుకుని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి, కన్వీనర్లు డా.కె.నూకరత్నం, డా.యామిని జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి లోకం

## ప్రతిభా వాణి

### బాలాంత్రపు రజనీకాంత రావు

(1820 - 2018)



బహుముఖ ప్రజ్ఞశాలి, పుంభావ సరస్వతి, కళాప్రపూర్ణ, కవి, పండితులు, సంగీత,సాహితీవేత్త, తొలితరం సంగీత దర్శకులు, గాయకులు అయిన డాక్టర్ బాలాంత్రపు రజనీకాంత రావు (1920-2018)గారి జయంతి ది. 29-01-2021. వారు వెంకట పార్వతీశ్వర కవులలో ఒకరైన "కవిరాజహంస" శ్రీ బాలాంత్రపు వెంకటరావు గారి కుమారులు. ఆంధ్ర విశ్వ విద్యాల యంలో తెలుగు, సంస్కృత భాషలలో ఆనర్స్ పట్టభద్రులైన తరువాత 1941లో "AIR"- చెన్నైలో కార్యక్రమ ప్రయోక్త అధికారిగా ప్రారంభించి, అనంతరం అహ్మదాబాద్, విజయవాడ, బెంగళూరు మొదలైన రేడియో కేంద్రములలో డైరక్టరుగాను, AIR నందు 36 సం.లు సేవలను అందించారు.

1947 ఆగస్ట్ 15 వ తేదీ భారత దేశమునకు స్వాతంత్ర్యము ప్రకటించిన రోజున వారు రచించి స్వరపరచిన "మ్రోయింపు జయభేరి" గేయము ఆలిండియా రేడియోలో ముందుగా ప్రసారమైన అనంతరం శ్రీ నెహ్రూగారు ప్రసంగించారు. అదేవిధంగా, తొలి స్వాతంత్ర్య వార్షికోత్సవము రోజున, శ్రీ రజని రచించి స్వరపరచిన గేయం "మాది స్వతంత్రదేశం" గేయం, ముందుగా ప్రసారమైంది.

భక్తిరంజని, ధర్మసందేహాలు (శ్రీ ఉషశ్రీ) ప్రవేశపెట్టి, విజయవాడ AIR కేంద్రము ఆకాశవాణిని జనరంజకంగా మలచిన ఆద్యులు. వీరు విజయవాడ కేంద్రంలో పనిచేసిన రోజులలో ప్రముఖ తెలుగురాష్ట్ర కర్ణాటక విద్వాంసులు పెక్కుమంది శాస్త్రీయ, లలిత సంగీత కీర్తనలు గానం చేయడం కోసం ప్రయోక్తగా పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యములో ప్రవేశపెట్టిన సంగీత శిక్షణ బహు ప్రశంసలు పొందింది. అదే విధంగా, తెలుగు వార్తా ప్రసారమునకు ముందు ఉదయం 07.00గంటలకు శ్రీ అన్నమాచార్యవారి కీర్తన ప్రసారం మరో రూపకల్పన.

వీరు మొదటితరం సినిమా సంగీత దర్శకులుగా చెప్పవచ్చు. స్వర్గసీమ, పేరంటాలు, గృహప్రవేశం, లక్ష్మమ్మకథ, మానవతి, రాజమకుటం, బంగారుపాప మొదలైనవాటికి స్వరకల్పనచేశారు. ఇవికాక, "నళిని, తారానాథ్" అనే వేరే పేరుతో సినిమాలకు సంగీతం సమకూర్చారు. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి అతిధిశాల ( ఉమర్ ఖయ్యాం) పర్షియన్ భాషలో కూర్చిన సంగీతం బహు ప్రశంశలు పొందింది. శతపత్ర సుందరి గేయ సంపుటి, మేఘసందేశం, చండీదాసు, సుభద్రార్జునీయం, శ్రీకృష్ణ శ్శరణంమమ, గ్రీష్మఋతువు, మేనకవి శ్వామిత్ర, క్షీరసాగరమథనం, విప్రనారా యణ, విశ్వవీణ (ఓర్ఫియస్), దివ్యజ్యోతి (బుద్ధుడు), నమోస్తుతే హరి, కళ్యాణ శ్రీనివాసం మొదలైన అనేక నృత్య సంగీత రూపకాలు వీరిరచనలలో కొన్ని.

రాజమహేంద్రవరం తెలుగు విశ్వ విద్యాలయం విజిటింగ్ ప్రొఫెసరుగా, శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి "వేంకటేశ్వరా కళాపీఠం నందు ప్రత్యేక అధికారిగా 04 సం.లు సేవలందించారు. వీరు రచించిన" ఆంధ్ర వాగ్గేయకార చరితము రచనకు కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమి అవార్డు 1961 వ సం.లో, సంగీత, సాహిత్య అకాడమీల రెంటినుండి పురస్కారములు, ఠాగూర్ అకాడమీ రత్న 2011, కళాప్రపూర్ణ ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 2007 లో "కళారత్న, నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తొలి సం. ఉగాది సందర్భంగా "వశిష్ఠ" పురస్కారం మొదలైనవి కాక, శ్రీ రజనీకాంత రావు గారు పలు పురస్కారములు పొందారు. అత్యంత ప్రతిభాశాలియైన సంగీత, సాహిత్య సరస్వతీవేత్త శ్రీ రజనీకాంత రావు గారికిదే నన్నయవాణి అక్షరనీరాజనం!!

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి





**25.01.21 (మీడియాసెల్)** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.జగన్నాథరావు విద్యార్థులకు సూచించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యాన సోమవారం నేషనల్ ఓటర్స్ డేను పురస్కరించుకుని వీసీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఓటుకున్న ప్రాధాన్యతను, ఓటు విలువను వివరించారు. రిజిస్ట్రార్ ప్రొ టి.అశోక్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటును నీతిగా, నిజాయితీగా వేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.బి.కెజియా రాణి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ పి.వో.లు డా. జె రాజమణి, డా. వి.మల్లిప్రియ, డా. ఎ.ఎస్.పద్మవల్లి, డా.అనితాకుమారి హాజరై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరంతర పరిశ్రమే విజయం



## స్ఫూర్తి

మనం చేసే ప్రతి పనిలోనూ కొత్తదనం ఉండాలి అని నమ్మే వాడిని నేను. అందుకని కొత్తగా ప్రవేశపెట్టిన ఎం.స్. పెట్రోలియం ఎక్సప్లోరేషన్ 5 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్స్‌లో (తరువాత ఈ కోర్సుని B.Sc + M. Sc జియాలజీ డ్యుయల్ డిగ్రీ కోర్సుగా మార్చారు) చేరాను. మొదటిగా నా స్నేహితులలో కొందరు హర్షం వ్యక్తం చేయగా కొంతమంది సందేహం వ్యక్తం చేశారు. కొత్తగా ప్రవేశ పెట్టినందున ఈ కోర్స్‌కి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉంటాయో లేదో అని కొంత మంది, పెట్రోలియం ఫీల్డ్‌లో ప్రస్తుతం మంచి అవకాశాలు ఉన్నాయని కొంత మంది చెప్పారు. నేను నన్నయ విశ్వవిద్యాలయం పై నమ్మకం ఉంచి 2009లో ఈ కోర్స్‌లో చేరాను. అప్పటికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పడి 3 సంవత్సరాలే అయినందున సరైన మౌలిక సదుపాయాలు లేవు. అయినప్పటికీ మా విభాగ అధ్యక్షులు ఆచార్య వై.శ్రీనివాస రావు గారు, సహాచార్యులు డా. కే.వి. స్వామి గారు మాకు ఎంతో కృషితో పాఠాలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్‌లో వివరంగా బోధించేవారు. భూగోళశాస్త్రాన్ని చక్కగా ప్రతి విషయమూ బోధించేవారు. వారి సహాయం, ప్రోత్సాహంతో నాకు 2014లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రతిభా పురస్కారం లభించింది. మనం నేర్చుకున్న విద్య సమాజానికి ఉపయోగపడాలని, అప్పుడే మనం నేర్చుకున్న విద్యకు న్యాయం చేయగలుగుతామని నేను భావిస్తాను. అందుకే ఎం.స్.సి. అయిన వెంటనే ఇనిస్టిట్యూట్ అఫ్ సైస్మోలాజికల్ రీసెర్చ్ (భూకంప పరిశోధన సంస్థానం, ఐ.ఎస్.ఆర్, గాంధీనగర్, గుజరాత్)లో జూనియర్ పరిశోధకుడిగా స్థానం సంపాధించాను. నేను ఇక్కడ పురాతన, ప్రస్తుత మరియు భవిష్యత్తులో రాగలిగే భూకంపాల మీద పరిశోధన చేస్తున్నాను. చేరిన మొదటి సంవత్సరంలోనే "బెస్ట్ రీసెర్చర్ అఫ్ ది ఇయర్ 2016" పురస్కారం లభించింది. 2017 అక్టోబర్‌లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలములో Ph.D. కోర్స్‌లో జాయిన్ అయ్యాను. ప్రస్తుతం నేను డా. కే.వి.స్వామి గారు మరియు ఐ.ఎస్.ఆర్ నుంచి డా.గిరీష్ చంద్ర కోట్యారి గారి ఆధ్వర్యాన ఈ.ఎం.ఆర్. కేటగిరీలో Ph.D. చేస్తున్నాను. నా Ph.D పరిశోధన చివరి దశలో ఉంది. నేను ఇప్పటి వరకు 18 పరిశోధన వ్యాసాలను జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించాను. నా ప్రయాణంలో స్వామి గారు మరియు గిరీష్ చంద్ర కోట్యారి గారు ఇచ్చిన ప్రోత్సాహం ఎంతో అమూల్యమైనది. మేము ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో ఖచ్ జిల్లాలోని ఖచ్ మెయిన్ ల్యాండ్ ఫాల్ట్ వల్ల 5000 సంవత్సరాల క్రితం వచ్చిన ఒక పెద్ద భూకంపం అవశేషాలను కనుగొన్నాం. దీని గురించి ఇటీవల టైమ్స్ అఫ్ ఇండియా పత్రికలో ఒక వ్యాసం కూడా ప్రచురించాం. నా జీవితానికి ఒక దారి చూపిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి, నా గురువులైన స్వామి గారు, గిరీష్ చంద్ర కోట్యారి గారికి ఎంతో రుణపడి ఉన్నాను. నిరంతర పరిశ్రమయే మనల్ని ఉన్నత శిఖరాలకు నడిపిస్తుంది. ఇదే నా నమ్మకం.

**రాజ్ సునీల్ కాంద్రేగుల ,**
**సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ఇన్స్టిట్యూట్ అఫ్ సైస్మోలాజికల్ రీసెర్చ్.**

# పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే







**27.01.21 (మీడియాసెల్)** పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్‌డే అత్యంత వైభవంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించడానికి, సదవగాహన ఏర్పర్చడానికి ఎంతగానో దోహదపడతాయని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మొక్కా జగన్నాథరావు అన్నారు. సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ జూనియర్ విద్యార్థులకు ఈ ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించడం వల్ల కళాశాలల్లో చక్కటి వాతావరణం ఏర్పడుతుందని, ఈవిటీజింగ్, ర్యాగింగ్ వంటి సామాజిక దురాచారాలు దూరం చేయొచ్చని పేర్కొంటూ ఛాంబర్స్ కళాశాల ఈ విధంగా పెద్ద స్థాయిలో ఫ్రెషర్స్‌డే నిర్వహించడం పట్ల అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ ఏర్పాటు చేసుకుని, చక్కటి వ్యక్తిత్వ నిర్మాణంతో ముందుకు సాగుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకుని, ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకుని, ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం ప్రయత్నం చేయాలని, అలా చేసినప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోగలరని ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు తదనాంతరం చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఛాంబర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.కృష్ణ వర్మ సారథ్యంలో సాగిన ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేశారు.











# విశ్వవిద్యాలయ విద్యా వ్యవహారాలు

## ACADEMIC AFFAIRS )

విశ్వవిద్యాలయంలోని అన్ని కోర్సులూ, అనుబంధ కళాశాలలలోని అన్ని విద్యా వ్యవహారాలను సమీక్షించి సూచనలు, అనుమతులు, విషయ పరిశీలనలు, మాదిరి ప్రశ్నపత్రాలు, సిలబస్, విద్యా సమావేశాల నిర్వహణ వంటి విద్యా కార్యక్రమాలను నిర్వహించే వ్యవస్థయే 'అకడమిక్ ఎఫైర్స్'.



## విద్యా వ్యవహారాల కార్యాచరణ

- యు.జి,పి.జి,ప్రొఫెషనల్, కొత్తకోర్సులు, సిలబస్, కరికులం రూపకల్పన
- విద్యా సంవత్సర ఎకడమిక్ క్యాలెండర్ రూపకల్పన.
- సిలబస్ మార్పులు,విద్యా సమావేశాలు,కమిటీ(BOS)నిర్వహణ
- ఇతర వ్యవస్థలతో MOU'S
- పరిశోధన,సిలబస్,బి.ఓ.ఎస్
- మాదిరి ప్రశ్నపత్రాలు, మార్పు ,చేర్పులు
- పరీక్షావిధానం రూపకల్పన
- సిద్ధాంత గ్రంథాలు-పరిశీలనకు పంపిచుట.
- యోగ్యతాపత్రాలు,మార్కుల నిర్ణయం,కాలపరిమితి.
- విద్యా సమస్యల పరిష్కారం.
- స్నాతక (డిగ్రీ),స్నాతకోత్తర(పి.జి. ),స్నాతకోత్తర శిక్షణ (బి.ఎడ్. )కోర్సుల విద్యా విషయాలు,వ్యవహారాల పర్యవేక్షణ.













## విద్యార్థులకు సౌలభ్యంగా ఉండేలా...

యు.జి.,పి.జి. ప్రోగ్రామ్స్ విషయంలో కామన్ స్ట్రక్చర్, సిలబస్, క్రెడిట్స్, పేపర్స్ వంటి విషయాల నిర్ణయం పారదర్శకంగా, సమానత్వంతో, విద్యార్థులకి - అధ్యాపకులకు సౌలభ్యంగా ఉండేలా చూస్తున్నాం. ఇటీవల అన్ని సబ్జెక్టులకూ బి.ఓ.ఎస్.లు ఏర్పాటు చేసి, రివ్యూ చేసి రివైజ్ చేశాం. ప్రతి అంశంలో మాదిరి ప్రశ్నపత్రాలు, సిలబస్ అప్డేట్ చేశాం. ఓకేషనల్ కోర్సులను కామన్ స్ట్రక్చర్ లోనికి తీసుకొచ్చాం,

**ఆచార్య వై. శ్రీనివాసరావు, డీన్ - విద్యా వ్యవహారాలు**

## 13 కొత్త కోర్సులకు అనుమతి


ఈ ఏడాది కొత్త కోర్సులకు అనుమతి ఇవ్వటమైంది. ట్రావెల్ & టూరిజం మేనేజ్మెంట్, అగ్రికల్చర్ & ఇంటర్ప్రెన్యుర్షిప్ వంటి 13 కొత్త కోర్సులకు అనుమతినిచ్చాం. ఉన్నత విద్యామండలి సలహా మేరకు యోగా, NSS, NCC, స్పోర్ట్స్‌లను నాన్ అకడమిక్ క్రెడిట్స్‌గా కొత్తగా ఏర్పాటు చేయటం జరిగింది.త్వరలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్, డిపార్ట్మెంట్ హెడ్స్‌కి నూతన విద్యావిధానం దృష్ట్యా అవేర్నెస్ ప్రోగ్రామ్ చేయబోతున్నాం.



← **డా. ఎం.గోపాలకృష్ణ, ఫ్యాకల్టీ అసోసియేట్**


**డా.డి.శ్రీధర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్** →











ADIKAVI NANNAYA UNIVERSITY:: RAJAHMAHENDRAVARAM

No. ANUR/DAA/Acad. calendar/2020/02


Academic Calendar: 2020-21 (UG/PG)

| Semester | Details | UG (including UGC-Voc) | MA/MCom /MSc | Engg/Pharmacy |
|---|---|---|---|---|
| 1st sem | Commencement of classes | 22.01.21 | 18.01.21 | 06.01.21 |
| | 1st Mid | 04.03.21 | 03.03.21 | 22.02.21 |
| | 2nd Mid | 09.04.21 | 06.04.21 | 25.03.21 |
| | Commencement of Exams | 27.05.21 | 24.05.21 | 30.04.21 |
| 2nd sem | Commencement of classes | 10.06.21 | 07.06.21 | 24.05.21 |
| | 1st Mid | 13.07.21 | 12.07.21 | 02.07.21 |
| | 2nd Mid | 24.08.21 | 20.08.21 | 04.08.21 |
| | Commencement of Exams | 04.10.21 | 30.09.21 | 16.09.21 |

(Date of approval: 09.01.21)

Note:

1. As per the vide GO RT No. 153 dated 30.10.20 issued by Govt of AP regarding guidelines for the commencement of Academic year 20-21, all the colleges have to ensure that it is prepared in all respects to carry out the academic activities and also follow necessary advisories/ guidelines/directions issued by the Central/State Government, Ministry of Education (MoE) or UGC from time to time to prevent the spread of COVID-19.
2. Regarding the date(s) of the festivals be followed as per the announcements made by the Govt of AP.



ADIKAVI NANNAYA UNIVERSITY:: RAJAHMAHENDRAVARAM

No. ANUR/DAA/Academic calendar/2020/01 13.11.2020

Academic Calendar: 2020-21 (UG/PG)

| Semester | Details | UG 2nd/ 3rd yr | PG 2nd yr Arts – MBA/ MEd/ MPEd | PG 2nd yr Science/ MCA | PG MCA 3rd yr |
|---|---|---|---|---|---|
| ODD | Commencement of classes | 20.11.2020 | 05.11.2020 | 16.11.2020 | 20.11.2020 |
| | 1st Mid | 28.12.2020 | 10.12.2020 | 22.12.2020 | 28.12.2020 |
| | 2nd Mid | 04.02.2021 | 20.01.2021 | 12.02.2021 | 04.02.2021 |
| | Odd-Exam | 13.03.2021 | 25.02.2021 | 06.03.2021 | 13.03.2021 |
| EVEN | Commencement of classes | 25.03.2021 | 09.03.2021 | 18.03.2021 | 25.03.2021 |
| | 1st Mid | 05.05.2021 | 22.04.2021 | 27.04.2021 | 05.05.2021 |
| | 2nd Mid | 25.06.2021 | 11.06.2021 | 17.06.2021 | 25.06.2021 |
| | Even-Exam | 02.08.2021 | 16.07.2021 | 26.07.2021 | 02.08.2021 |


Academic Calendar: 2020-21

| Semester | Details | B.Tech/ BPharm 2nd yr | B.Tech/ BPharm 3rd yr | B.Tech/ BPharm 4th yr | BEd/ BPEd/ DPEd 2nd yr | UG/ PG Law (2/3/4/ 5yrs) |
|---|---|---|---|---|---|---|
| ODD | Commencement of classes | 24.11.2020 | 16.11.2020 | 05.11.2020 | 24.11.2020 | 30.11.2020 |
| | 1st Mid | 02.01.2021 | 22.12.2020 | 10.12.2020 | 02.01.2021 | 05.01.2021 |
| | 2nd Mid | 09.02.2021 | 12.02.2021 | 20.01.2021 | 09.02.2021 | 16.02.2021 |
| | Odd-Exam | 17.03.2021 | 06.03.2021 | 25.02.2021 | 17.03.2021 | 25.03.2021 |
| EVEN | Commencement of classes | 29.03.2021 | 18.03.2021 | 09.03.2021 | 29.03.2021 | 03.04.2021 |
| | 1st Mid | 07.05.2021 | 27.04.2021 | 22.04.2021 | 07.05.2021 | 28.05.2021 |
| | 2nd Mid | 01.07.2021 | 17.06.2021 | 11.06.2021 | 01.07.2021 | 05.07.2021 |
| | Even-Exam | 06.08.2021 | 26.07.2021 | 16.07.2021 | 06.08.2021 | 13.08.2021 |

Note:

1. As per the vide GO RT No. 153 dated 30.10.20 issued by Govt of AP regarding guidelines for the commencement of Academic year 20-21, all the colleges have to ensure that it is prepared in all respects to carry out the academic activities and also follow necessary advisories/ guidelines/directions issued by the Central/State Government, Ministry of Education (MoE) or UGC from time to time to prevent the spread of COVID-19.
2. Regarding the date(s) of the festivals be followed as per the announcements made by the Govt of AP.

Page 2 of 3



ADIKAVI NANNAYA UNIVERSITY:: RAJAHMAHENDRAVARAM

Details of WORKING DAYS/HOLIDAYS (2020-21 Academic year)

| Month | Holidays Description | No. of Holidays | No. of Working Days | Total |
|---|---|---|---|---|
| 5th Nov, 2020 | 8, 15, 22, 29 Sundays<br>14 Diwali | 5 | 21 | 26 |
| December, 2020 | 6, 13, 20, 27 Sundays<br>25 Christmas | 5 | 26 | 31 |
| January, 2021 | 3, 10, 17, 24, 31 Sundays<br>13, 14, 15 Pongal<br>26 Republic Day | 8 | 23 | 31 |
| February, 2021 | 7, 14, 21, 28 Sundays | 4 | 24 | 28 |
| March, 2021 | 7, 14, 21, 28 Sundays | 4 | 27 | 31 |
| April, 2021 | 4, 11, 18, 25 Sundays<br>2 Good Friday*<br>5 Babu Jagjivan Ram Jayanti<br>21 Sri Ram Navami* | 7 | 23 | 30 |
| May, 2021 | 2, 9, 23, 30 Sundays<br>10th to 22nd Summer Vacation (13 days)<br>13 Ramzan | 18 | 13 | 31 |
| June, 2021 | 6, 13, 20, 27 Sundays | 4 | 26 | 30 |
| July, 2021 | 4, 11, 18, 25 Sundays<br>20 Bakrid* | 5 | 26 | 31 |
| August 2021 | 1, 8, 15, 22, 29 Sundays<br>15 Independence Day<br>19 Muharram*<br>30 Janmashtami* | 8 | 23 | 31 |
| | Total | 68 | 232 | 300 |

*The confirmed dates of festivals/holidays are as per the State Government be strictly followed.

Page 3 of 3

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in